వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠోత్సవం

ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనకు హాజరైన భక్తులు

నేరేడుచర్ల, ఆగస్టు 19 : మండల కేంద్రంలో దాతల సహకారంతో నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం వైభవంగా, వేదమంత్రాలతో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈనెల 17 నుంచి ప్రారంభమైన మహోత్సవాల్లో చివరి రోజైన సోమవారం వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జొన్న పట్ల కిశోర్ శర్మ ఆధ్వర్యంలో గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహ, అయ్యప్ప స్వామి, కీర్తి ధ్వజ ప్రతిష్ఠను మేళ తాళాలతో, వేద మంత్రాల మధ్య, సంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. భక్తులు వేలాది సంఖ్యలో హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటీ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎస్ఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును నిర్వహించారు.

శాస్త్రోక్తంగా విఖనస జయంతి

విఖనస మహర్షికి పూజలు చేస్తున్న అర్చకులు

మఠంపల్లి, ఆగస్టు 19 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల భృగు, అత్రి, కశ్యప, మరీచి సమేత విఖనస ఆచార్యుల జయంతి ఉత్సవాలను సోమవారం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాక్షాత్తూ శ్రీమన్నారాయణుడి పుత్రుడు విఖనస మహర్షి శ్రావణమాసం శ్రవణ నక్షత్రం సింహలగ్నంలో నైమిషారణ్యానికి విచ్చేసి భక్తులకు మోక్షం ప్రసాదించుటకు విగ్రహారాధారణ, దేవాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారని వారి విశిష్టతను అర్చకులు తెలిపారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, విశేష స్నపన, అచార్య స్తోత్ర పాఠ పఠన, కల్పసూత్ర పఠన నీరాజన మంత్ర పుష్పాదులు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండ్రుగొండలో సుదర్శన హోమం

సుదర్శన హోమం జరిపిస్తున్న అర్చకులు

చివ్వెంల, ఆగస్టు 19 : మండలంలోని ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం హయగ్రీవ జయంతిని పురస్కరించుకుని సుదర్శన సహిత లక్ష్మీ నారసింహ హోమాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీమాన్ కిరణ్ కుమారాచార్యులు, ఆలయ పూజారి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు హైదరాబాద్, ఇతర జిల్లాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

సంతోషిమాత జన్మదిన వేడుకలు

అమ్మవారికి కంఠ హారాన్ని సమర్పిస్తున్న ఆలయ కమిటీ, భక్తులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 19 : సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని ఆ ఆలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాఖీ ఉత్సవం నిర్వహించి భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు కంఠ హారాన్ని ప్రధానార్చకుడు ఇరువంటి శివరామకృష్ణ శర్మ అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, పాలవరపు రామ్మూర్తి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొలకల బుట్టలు ఎత్తుకొస్తున్న గిరిజన యువతులు

ఘనంగా తీజ్

బొడ్రాయిబజార్, ఆగస్టు 19 : జిల్లా కేంద్రంలోని 16వ వార్డు తిరుమలనగర్ బేచిరాగ్ మాధారం ముత్యాలమ్మ ఆలయం వద్ద గిరిజనులు సోమవారం తీజ్ పండుగను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సలిగంటి సరితావీరేందర్, మాజీ ఎంపీపీ ధరావత్ వీరన్ననాయక్, మాజీ జడ్పీటీసీ జాటోతు రాజేశ్‌నాయక్ మాట్లాడుతూ గతంలో పల్లెలు, తండాలు, గూడేల్లో నిర్వహించే తీజ్ పండుగను ఇప్పుడు పట్టణాల్లో సైతం నిర్వహించడం అభినందనీయమన్నారు. తీజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్, కో-కన్వీనర్ ధరావత్ మంగ్త్యా, ధరావత్ అజయ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు ధారాసింగ్, రఘుపతి, డీటీ లాలు, హుస్సేన్, పాండు, నాగు, లాలు, బాలాజీ, కిషన్, తావుర్యా, నర్సింహపాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

సూర్యాపేటలీగల్, ఆగస్టు 19 : ఈ నెల 16న న్యాయవాది సంతోశ్‌పై పోలీసుల దాడిని ఖండిస్తూ జిల్లా కోర్టులో సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో విధులు బహిస్కరించి నిరసన చేపట్టారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి డి.మల్లయ్య, పి.నర్సయ్య, పి.ప్రదీప్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME

★I, POTTABATHINI RAJESWARI, R/o. H.No. 1-141, Koyyalagudem, Choutuppal, Yadadri District, TS-508 252 have Changed My Name to VARKALA ANITHA, W/o. Varkala Babu.
NT-326236

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు బాగాలుసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గా. పర్వతపల్లి, మం॥ నల్గొండ.
నల్గొండ : 9182777628 | నల్గొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | భువనగిరి : 9182777630 | మిర్యాలగూడ : 9182777059
కోదాడ : 9182777634 | తుంగతుర్తి : 9182777634

సూర్యాపేట : కలెక్టర్‌కు రాఖీ కడుతున్న దివ్యాంగురాలు అనూష

బొడ్రాయి బజార్ : పారిశుధ్య కార్మికులకు రాఖీ కడుతున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నేరేడుచర్లలో రాఖీ కడుతున్న దృశ్యం

సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ఘనంగా రాఖీ పౌర్ణమి
- మహిళలతో కిటకిటలాడిన బస్టాండ్లు

సూర్యాపేట/మేళ్లచెర్వు/ నేరేడుచర్ల/సూర్యాపేట రూరల్/చివ్వెంల/ తిరుమలగిరి/తుంగతుర్తి/నూతనకల్, ఆగస్టు 19 : సోదర భావానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటారని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లాలోని సంక్షేమ అధికారి కార్యాలయ పరిధిలో బాలసదనం చిన్నారులు సోమవారం కలెక్టర్‌కు ఆయన చాంబర్‌లో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించినప్పుడే నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. అనంతరం పిల్లలను ఆశీర్వదించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ నరసింహారావు, చైతన్యనాయుడు, చిన్నారులు అనూష, పూజ, అంజలి, ఆదిలక్ష్మి, వర్షిత, నవనీత, సౌమ్య, మదనశ్రీ, రేఖ, డీసీపీయూ రవికుమార్, చిల్డ్రన్ హోమ్ సూపరిండెంట్ మంగతాయి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మీరా ఉన్నారు.

అదే విధంగా జిల్లాలోని అన్ని మండలాల్లో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వారి సోదరులకు రాఖీ కట్టి సోదరి భావాన్ని చాటారు. పండుగ సందర్భంగా స్వీట్ షాపులు, రాకీ సెంటర్లలో సందడి నెలకొన్నది. రాఖీ కట్టడానికి సొంతూళ్లకు వెళ్లే మహిళలతో బస్టాండ్లు కిటకిటలాడాయి.

సూర్యాపేట రూరల్ : బీఆర్ఎస్ మండల నాయకుడు రాఘవరెడ్డికి రాఖీ కడుతున్న ఆయన సోదరిమణులు

నూతనకల్‌లో అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు

మేళ్లచెర్వులో సోదరుడికి రాఖీ కడుతున్న చిన్నారి

పారిశుధ్య కార్మికులకు రాఖీ కట్టిన మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

నేరేడుచర్లలో ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కోదాడ టౌన్ : స్వీట్లు తినిపించుకుంటున్న ఫొటోగ్రాఫర్లు

అర్వపల్లి : లూయిస్ డాగ్రే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

నేరేడుచర్ల, ఆగస్టు 19 : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు శ్రీనివాస చారి, పంగ బుచ్చిబాబు, చందమళ్ల చరణ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, జి. సైదిరెడ్డి, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, చిట్టి అబ్రహం, వెంకన్న, ఉపేందర్, వినోద్, రాజేశ్, సందీప్ తదితరులున్నారు.

కోదాడటౌన్ : పట్టణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ డాగ్రే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, బొమ్మల వెంకన్న, జెమిని నరేశ్, వత్సవాయి ఉపేందర్, వాసు, అల్లబక్ష, సైదా, శ్రీను, నరసింహారావు, వీరబాబు, నరేందర్, ఉపేందర్, శ్రావణ్, మణి పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల కేంద్రంలో స్థానిక ఫొటోగ్రాఫర్లు కలిసి లూయిస్ డాగ్రే చిత్రపటానికి నివాళులర్పించారు. ఆ సంఘం మండలాధ్యక్షుడు శిగ జాని, శోభన్, మహేశ్, రవీందర్, కృష్ణ పాల్గొన్నారు.

సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ సైదిరెడ్డి

శివగంగ లిఫ్ట్‌ను ఆన్ చేస్తున్న ఎస్ఐ సైదిరెడ్డి

చింతలపాలెం, ఆగస్టు 19 : రైతులందరు సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెల్లటూరు శివారులో గల శివగంగ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మోటార్లను లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట్‌రెడ్డితో కలిసి ఎస్ఐ సోమవారం స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు సీతారెడ్డి, నారాయణరెడ్డి, ఇంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, హనిమిరెడ్డి, సుందర మౌళేశ్వరరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంకిరెడ్డి, నరేందర్‌రెడ్డి, వీరబాబు, పుల్లయ్య, సత్యం, రవి పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకురాలు మృతి

సక్కుబాయమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఐ నాయకులు

చిలుకూరు, ఆగస్టు 19 : మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావు సతీమణి, సీపీఐ పార్టీ సీనియర్ నాయకురాలు దొడ్డా సక్కుబాయి(85) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలు పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావెళ్ల నాగేశ్వర్‌రావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, ఉజ్జయిని యాదగిరిరావు, గన్నా చంద్రశేఖర్ తదితరులు సంతాపం తెలిపారు.

శివాలయంలో టెంకాయల విక్రయానికి 22న వేలం

మేళ్లచెర్వు, ఆగస్టు 19 : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఏడాది పాటు కొబ్బరికాయలు, పూజ సామగ్రి, లడ్డూ, పులిహోర ప్రసాద విక్రయ హక్కుల కోసం ఈ నెల 22న ఆలయ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు అభివృద్ధి కమిటీ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు కోరారు.

నేడు గడ్డం వెంకట్‌రెడ్డి సంతాప సభ

కోదాడటౌన్, ఆగస్టు 19 : పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నేడు ఉదయం 11 గంటలకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్స్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గీయ గడ్డం వెంకట్‌రెడ్డి సంతాప సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి చండూరు ప్రసాదరావు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శివరామయ్య టి. వీరబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు హాజరు కావాలని సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు.

ప్రజావాణి దరఖాస్తులపై వెంటనే స్పందించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

గ్రీవెన్స్ సమావేశానికి హాజరైన అధికారులు

సూర్యాపేట, ఆగస్టు 19 : ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్.లతతో కలసి అర్జీదారుల నుంచి ఆయన దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ, క్లినికల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సిబ్బంది విధిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 5, డీఎంహెచ్ఓ 1, డీఏఓ 2, ఆర్ అండ్‌బీ1, ఇతర శాఖలకు 4, మొత్తం 13 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ పద్మారావు, శ్రీలత, సుదర్శన్, అధికారులు పాల్గొన్నారు.

కోల్‌కతా నిందితుడిని కఠినంగా శిక్షించాలి

సూర్యాపేట అర్బన్ : ర్యాలీ నిర్వహిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

నూతనకల్ : చిల్పకుంట్లలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ధర్నా

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 19 : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌ను లైంగికదాడి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం నుంచి కొత్త బస్టాండ్ వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపాక లింగయ్య, ముత్తయ్య, భిక్షం, ఆర్.ప్రతాప్, రామనర్సయ్య, పలన్, వీరన్న, సైదులు, శ్రీను, యాదగిరి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

చిల్పకుంట్లలో నిరసన

నూతనకల్ : కోల్‌కతా నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రగతి శీల మహిళ సంఘాలు (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో మెయిన్ రోడ్డుపై సోమవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత, ఆ సంఘం నాయకులు కూసు జయసుధ, మున్న సుగుణమ్మ, మున్న వెంకమ్మ, జటంగి లింగమ్మ, ఉప్పుల రమాతార, సోమమ్మ ఉన్నారు.

టీఆర్‌పీఎస్ ఎన్నికల్లో రాజ్‌కుమార్ గెలుపు పట్ల హర్షం

స్వీట్లు తినిపించుకుంటున్న పద్మశాలి సంఘం నాయకులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 19 : రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించిన ఎన్నికల్లో వల్లకాటి రాజ్‌కుమార్ 13వేల ఓట్ల మేజార్టీతో గెలుపొందడంపై ఆ సంఘం నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ కార్యదర్శి చలమల్ల నర్సింహ, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేశ్, జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు ఏలె సత్యనారాయణ, సుదర్శన్, యుగంధర్, ఈపూరి సుదర్శన్, నర్సింహారావు, పున్న వెంకన్న, బాల్నె క్రాంతి పాల్గొన్నారు.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు

సూర్యాపేట, ఆగస్టు 19 : వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన బాల బాలికలకు 2025 సంవత్సరంలో అందించనున్న ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు ఆగస్టు 31, 2024లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుకు మెడల్, సర్టిఫికెట్, ఇతర బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ అవార్డుల కోసం 5 నుంచి 18 ఏండ్ల లోపు వారు అర్హులని, ఇన్నోవేషన్, సోషల్ సర్వీస్, ధైర్య సాహసాలు, పాండిత్యం, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు వంటి రంగాల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో నేషనల్ అవార్డు పోర్టల్ (https://awards.gov.in/) దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ప్రతిని జిల్లా సంక్షేమాధికారి, మహిళా శిశు వికలాంగులు, వయో వృద్ధుల శాఖ కలెక్టరేట్ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పూర్ణిమ

కోదాడటౌన్, ఆగస్టు 19 : పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జంధ్యాల పూర్ణిమను నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు గోలి నాగరాజు నివాసంలో పద్మశాలీయుల కుల దైవం మార్కండేయ మహామునికి పండితులు విశిష్ట పూజలు చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం పట్టణాధ్యక్షుడు గోలి నాగరాజు, గకొంగరి నరసింహారావు, నక్క చంద్రం, పిండిప్రోలు శ్రీనివాస్, చిట్టిప్రోలు శ్రీనివాస్, చిట్టిప్రోలు గిరిప్రసాద్, దామోదర్, కల్వకుంట్ల రత్నాకర్, చెరుపల్లి మట్టయ్య, గొర్రె రాజేశ్, నాగుల బాలాజీ, నరేందర్ పాల్గొన్నారు.

ఇద్దరు రెవెన్యూ ఉద్యోగుల సస్పెన్షన్

సూర్యాపేట, ఆగస్టు 19 : ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులను సస్పెండ్ చేసి ఓ తాసీల్దార్‌ను బదిలీ చేస్తూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కోదాడ తాసీల్దార్ సాయిరాం, ఆర్ఐ పి.సుజిత్ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో స్పందించిన కలెక్టర్ కోదాడ ఆర్డీఓతో విచారణ చేయించారు. ఆరోపణలు నిజమని తేలడంతో తాసీల్దార్ సాయిరాంను బదిలీ చేసి, ఆర్ఐ సుజిత్‌ను సస్పెండ్ చేశారు. అదే విధంగా జిల్లా కలెక్టరేట్‌లో పరిపాలన విభాగంలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న నాగారం తాసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ షఫిపై తోటి ఉద్యోగుల నుంచి పలు ఆరోపణలు రావడంతో విచారణ చేసి సస్పెండ్ చేశారు.

రెండు బైకులు ఢీ.. వ్యక్తి మృతి

- ముగ్గురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

కోదాడ రూరల్, ఆగస్టు 19 : పట్టణంలోని ప్రధాన రహదారిపై ఆదివారం అర్ధరాత్రి రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చెరువు బజార్‌కు చెందిన గునుగుంట్ల రామకృష్ణ(48) కూరగాయల మార్కెట్‌లో పని చేస్తుంటాడు. తన మనుమరాలికి ఆరోగ్యం బాగాలేక పోవడంతో ఆదివారం రాత్రి మందుల కోసమని బయటకు వచ్చాడు. మెడిసిన్ తీసుకొని గోల్డ్ బజార్ సమీపంలో రోడ్డు దాటడం కోసం టర్నింగ్ మధ్యలో వేచి ఉండగా బస్టాండ్ నుంచి హుజూర్‌నగర్ రోడ్డు వైపు ట్రిపుల్ రైడింగ్‌లో బైక్ వేగంగా వచ్చి రామకృష్ణ ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బైక్‌పై ఉన్న నల్లని మురళి, గూడెపు నవీన్, దాసోజు శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా ముగ్గురు యువకుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. రామకృష్ణ భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

నిద్రిస్తున్న మహిళలే టార్గెట్

- వరుస దొంగతనాల్లో వ్యక్తి రిమాండ్

నేరేడుచర్ల, ఆగస్టు 19 : నిద్రిస్తున్న మహిళల మెడలో నుంచి బంగారు గొలుసుల దొంగతనాల్లో నిందితుడిగా ఉన్న మండలంలోని మేడారం గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు ఎస్ఐ రవీంద్రనాయక్ సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అంతని గోపి అనంతగిరి మండలం శాంతినగర్‌లో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 2023 సంవత్సరం సెప్టెంబర్ 15న రాత్రి సమయంలో మేడారంలో ఇంట్లో నిద్రిస్తున్న నెమలితోక సొడమ్మ మేడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడును దొంగలించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అదే రోజు కేసు నమోదైంది. ఇదిలా ఉండగా చిలుకూరు మండలంలోని పోలేనిగూడెంలో 2022 మే 5న నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసును దొంగలించి నేరేడుచర్లలో విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. రెండు కేసులకు సంబంధించి 40 గ్రాముల రెండు బంగారు గొలుసులను స్వాధీన పర్చుకుని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అతడిపై మునగాల, సూర్యాపేట రూరల్, చివ్వెంల, మోతె, నడిగూడెం, చిలుకూరు, నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్లలో పలు సెక్షన్ల కింద కేసులు ఉన్నట్లు ఎస్ఐ చెప్పారు.